క్లుప్తంగా

శివ్వాల మృతి కళారంగానికి తీరనిలోటు

పాతపట్నం: స్థానిక రంగస్థల కళాకారుల సమాఖ్య సభ్యుడు, సీనియర్ కళాకారుడు శివ్వాల సూర్యనారాయణ మృతి కళారంగానికి తీరని లోటని సంఘం సభ్యులు పెద్దింటి మోహన్‌దాస్, మెట్ట అంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి కూడలిలో శివ్వాల సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.మధుబాబు, హరిబాబు, దువ్వారి భానుమూర్తి, షణ్ముఖరావు, రమణ, దుర్గాప్రసాద్, కృష్ణస్వామి, పార్వతీశం, సూర్యకళా పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ


పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: కొండవలస గ్రామానికి చెందిన రేఖమ్మ 53వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు పేద ప్రజలకు దుస్తులు, పండ్లు, మిఠాయిలు బుధవారం జేశారు. కొండవలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఇతర స్టేషనరీ పంపిణీ చేశారు. అలాగే మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లావేటి అనిల్‌కుమార్, స్థానిక సర్పంచ్ లావేటి విశ్వేశ్వరరావు, హెచ్‌ఎం మునగవలస శ్రీకాంత్, అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి


రికార్డులు పరిశీలిస్తున్న ఏఎస్పీ విఠలేశ్వరరావు

హిరమండలం: జిల్లాలో నేరాల నియంత్రణకు కృషిచేస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్) పి.విఠలేశ్వరరావు తెలిపారు. బుధవారం హిరమండలం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. మండలంలోని నేరాల వివరాలు సీఐ ఆర్.వేణుగోపాలరావు, ఎస్‌ఐ జి.నారాయణస్వామిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో క్రైమ్‌రేటు తగ్గేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం పనిచేస్తు న్నారన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేడుతున్నామన్నారు.

జాతీయస్థాయి షాట్‌పుట్ పోటీల్లో ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొందూరు: జాతీయ స్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడాపోటీల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.నాగవర్ధన్ షాట్‌పుట్ క్రీడలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం పొందాడు. ఈ నెల 15 నుంచి 19 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన 25వ జాతీయ స్థాయి పోటీల్లో బధిరుల విభాగంలో సత్తాచాటి రజత పతకం, ప్రశంసాపత్రం పొందాడు. 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలిచాడు. హెచ్‌ఎం పీవీ రామరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యసనాలకు గురికావద్దు


మాట్లాడుతున్న ఎస్‌ఈబీ ఎస్‌ఐ సంధ్యారాణి

నరసన్నపేట: విద్యార్థులు వ్యసనాలకు గురికావద్దని స్థానిక ఎస్‌ఈబీ ఎస్‌ఐ సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె స్థానిక సంపత్ సాయి జూనియర్ కళాశాలతోపాటు ఎంఎల్ ఆర్‌నాయుడు, ప్రిజమ్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వీటి వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువచ్చేలా మసులుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగిస్తే చట్ట రిత్యా నేరమన్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ఎస్‌ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

హిరమండలం: సుభలయ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలను రాజీవ్ విద్యామిషన్ (ఆర్‌వీఎం) సీఎంఓ హరికృష్ణ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులు తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన సమ్మెటివ్, ఫార్మెటివ్ పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల గ్రేడింగ్ రికార్డులు పరిశీలించారు.

ఆలోచనలు అదిరేలా..

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన పలు ప్రాజెక్టులు
- విద్యార్థులకు పలువురి అభినందన


సారవకోట: అధికారుల నుంచి బహుమతులు అందుకుంటున్న కేజీబీవీ విద్యార్థులు


ఆమదాలవలస: చింతాడ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు


సారవకోట: సవరబొంతు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు

పలువురి విద్యార్థుల ఆలోచనలకు ఆదిలరేలా అనిపించాయి. వారి ఆలోచనలను వినూత్నంగా ఆవిష్కృతం చేశారు. శ్రీకాకుళం పట్టణంలో బుధవారం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ ప్రాజెక్టులను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. పలు మండలాలకు చెందిన విద్యార్థుల ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సారవకోట: మండలం నుంచి రాష్ట్ర స్థాయికి రెండు ప్రాజెక్టులు ఎంపికైనట్లు ఎంఈఓ ఎం.వి.రమణ తెలిపారు. ఐదు విభాగాలలో 10 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని, దీంట్లో రెండు విభాగాల నుంచి ఒక్కొక్కటి చొప్పున మండలం నుంచి ఎంపికయ్యాయన్నారు. సవరబొంతు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ఏకో ఫ్రెండ్లీ థీమ్ నుంచి ఆరటి దవ్వల నారతో చేతి సంచులు, బుట్టలు తదితర వస్తువులు తయారీ ప్రాజెక్టు ఎంపికైందన్నారు. సారవకోట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు గణిత విభాగం నుంచి త్రికోణమితి ద్వారా ఎత్తైన భవనాలను విధంగా కొలుస్తారో వివరించే ప్రాజెక్టు ఎంపికైందన్నారు.

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మాథ్స్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. పదో తరగతి విద్యార్థులు వెంకటేష్, పవన్ ప్రదర్శించిన గోల్డెన్ రేషియో మాథ్స్ ప్రాజెక్టు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి చింతాడ గ్రామంలో గల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'సహజ రంగులు–ఆరోగ్యంపై వాటి సానుకూల ప్రభావం' ప్రాజెక్టు ఉత్తమ ప్రదర్శనగా గుర్తించారు. ఈ ప్రాజక్టును రాష్ట్ర స్థాయిలో జరగనున్న సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపిక చేసినట్లు హెచ్‌ఎం బి.రామకృష్ణ తెలిపారు.

సరుబుజ్జిలి: పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పైడి మౌనిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం తులసీరావు వెల్లడించారు. కెమోకూలింగ్ ఫ్రిజ్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చూపిందన్నారు. విద్యార్థిని, ఫిజిక్స్ అధ్యాపకుడు వినాయకరావును అభినందించారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో పొందూరు మండలం తాడివలస పంచాయతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో బుధవారం సమీక్ష నిర్వహించారు. జగనన్న పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులను గృహసారథుల ద్వారా గుర్తించి కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. గ్రామాల్లోని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే దశల వారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్, పొందూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునిల్, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, పార్టీ నాయకుడు కిల్లి నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మాన కృష్ణదాస్‌ను కలిసిన కోలా గురువులు



ఎమ్మెల్యేల కోటాలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోలా గురువులును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలాకి మండలం మబుగాంలో నరసన్నపేట ఎమ్మెల్యే కృష్ణదాస్‌ను కోలా బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువులును కృష్ణదాస్ అభినందించారు. పెద్దల సభకు వన్నె తేవాలని ఆకాంక్షించారు.

– పోలాకి

భారీ చెట్టు నరికివేత


నరికేసిన చెట్టు మొదలు

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని శ్మశాన వాటిక (ప్రభుత్వస్థలం)లో ఉన్న భారీ చెట్టును గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నరికివేసి తన సొంత అవసరానికి ఉపయోగించుకుంటున్న విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఇటుకల బట్టీ వద్ద నరికిన చెట్టు కొమ్మలు ఉన్నట్లు ఆర్ఐ వైకుంఠరావు తెలుసుకుని బుధవారం పరిశీలించారు. వాటిని స్వాధీనం చేసున్నట్లు తహసీల్దార్ సరోజిని తెలిపారు. చెట్టును నరికినవారి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తు కఠినచర్యలు తప్పవన్నారు.

గృహసారథుల శిక్షణ రేపు

సారవకోట: మండలంలోని అద్దపనస గ్రామంలో శుక్రవారం మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించనునట్లు నరసన్నపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ కృష్ణచైతన్య హాజరవుతారన్నారు. పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలో గల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, ఆటోలను గురువారం వద్ద వేలం వేయనున్నారు. ఈ మేరకు ఎస్‌ఈబీ సీఐ వై.లక్ష్మునాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం పది గంటలకు ఎస్‌ఈబీ స్టేషన్ వద్దకు ఆధార్ జిరాక్స్, రూ.1000 ముందస్తుగా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హిరమండలం/పాతపట్నం/ఆమదాలవలస: ఇంటర్మీడియెట్ మధ్యలో మానేసిన విద్యార్థుల కోసం ఏపీ ఇంటర్ బోర్డు సార్వత్రిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ మేకు హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పట్నాయక్, పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత, ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యాంసుందర్ బుధవారం తెలిపారు. ఇంటర్‌లో చేరేందుకు ప్రత్యేక ప్రవేశాలు కల్పించారన్నారు. వీరికి ప్రత్యేక శిక్షణ ద్వారా ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్‌లో చేరాలనుకునేవారు పదో తరగతి మార్కుల లిస్టుతో ఈ నెల 26వ తేదీలోగా ప్రిన్సిపాళ్లను కలిసి అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

కొత్తూరు: మండలంలోని నేతాజీనగర్ కాలనీకి చెందిన పెద్దకోట మాధవరావు ఇటీవల మృతి చెందారు. ఆయన భార్య మీనాక్షికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేలను వైఎస్సార్‌సీపీ నాయకుడు, జిల్లా వ్యవసాయ జిల్లా సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు బుధవారం అందజేశారు. మిగిలిన రూ.90 వేలు త్వరలోనే అందజేస్తామన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కారులో మంటలు

- ప్రయాణికులు సురక్షితం

పొందూరు: మండలంలోని తాడివలస సమీపంలో బుధవారం ఉదయం ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. గ్రామానికి చెందిన అంపోలు భాస్కర్ విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నారు. భార్య, కుటుంబ సభ్యులతో కలిసి తాడివలసలోని బంధువుల ఇంటికి వస్తున్నారు. గ్రామానికి అర కిలోమీటరు దూరంలో రోడ్డుపై మినప చేను ఉండటంతో వేడికి ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న వ్యక్తులు అప్రమత్తం చేయడంతో ప్రయాణికులంతా కిందకి దిగిపోయారు. పెను ప్రమాదం తప్పింది.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

- టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి


నిర్వాసితులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

మెళియాపుట్టి: మండలంలోని ఆఫ్‌షోర్ నిర్వాసితుల సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తామని, అధైర్యపడవద్దని టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం చీపురుపల్లి గ్రామంలో నిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు పలువురికి రాలేదని, కొంతమందికి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించలేదని నిర్వాసితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా డీపట్టాలకు సంబంధించి కొంతమందికి డబ్బులు ఖాతాలలో జమ కావాల్సి ఉందన్నారు. వీటిపై స్పందించిన సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేల ఎకరాల్లో పంటలు పండాలనే ఆలోచనతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతుందన్నారు. తన పరిధిలో పరిష్కారమయ్యే వాటికి వెంటనే పరిష్కారం దిశగా చూస్తామని అన్నారు. మిగతా వాటిని కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. దీనికి నిర్వాసితులు సహకరించాలని కోరారు. అనంతరం నిర్వాసితులు కట్టుకున్న ఇళ్లను పరిశీలించారు. తహసీల్దార్ పి.సరోజిని తదితర అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ కృషీవలుడు బొడ్డేపల్లి


బొడ్డేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రమేష్, ఇతర నాయకులు

ఆమదాలవలస రూరల్: వ్యవసాయరంగ ప్రగతికి కృషి చేసిన స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు ఎనలేనివని మాజీ మున్సిపల్ చైర్మన్, ఆయన మనవడు బొడ్డేపల్లి రమేష్ అన్నారు. రాజగోపాలరావు 31వ వర్ధంతి సందర్భంగా మండలంలో అక్కులపేట జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజగోపాలరావు ఆశయసాధనకు కృషి చేస్తానన్నారు. ఆరుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. వంశధార ప్రాజెక్టుకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవయ్యతో శంకుస్థాపన చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాగా ఏర్పాటు చేసి, కేంద్రం నుంచి వెనుకబడిన జిల్లాగా గుర్తించి నిధులు మంజూరుకు కృషి చేశారన్నారు. వంశధార నదిపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టుగా నామకరణం చేయడంపై ఆయన కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. నైరా వ్యవసాయ కళాశాల, ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, జిల్లా జూడో క్రీడల చైర్మన్ చింతాడ రవికుమార్, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, బొడ్డేపల్లి గోవిందరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, సువ్వారి నేతాజీ, అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఏర్పాటుకు రూ.2 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

కొత్తూరు: మండలంలోని గూనభద్ర అపోజిట్ ఆర్‌ఆర్ కాలనీలో నిర్మిస్తున్న వన మహాలక్ష్మి దేవి ఆలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటుకు దిమిలి గ్రామానికి చెందిన దారపు మృత్యుంజయనాయుడు, హంస దంపతుల జ్ఞాపకార్థం కుమారులు, కుమార్తెలు రూ.రెండు లక్షల విరాళాన్ని బుధవారం సర్పంచ్ పెదకోట సాధుబాబు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందించిన వారిలో దారపు భాస్కరరావు, కృష్ణారావు, రాంబాబు, వెంకటరమణమూర్తి, లక్షణరావు, సొంట్యాన ధనలక్ష్మి, రౌతు భాగ్యలక్ష్మి, ఎర్నాన గజలక్ష్మి, పిన్నింటి గృహలక్ష్మి, దేదలబాలమ్మ ఉన్నారు. దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


ఎంబ్రాయిడరీ యూనిట్‌ను పరిశీలిస్తున్న నాగలక్ష్మి

నరసన్నపేట: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సబ్సిడీ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని స్వయం శక్తి సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జీవనోపాధుల డీపీఎం ఎ.నాగలక్ష్మి అన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పీఎంఈజీపీ పథకం అమలులో భాగంగా నరసన్నపేటలోని ఎంబ్రాయిడరీ యూనిట్‌ను బుధవారం పరిశీలించారు. రూ.పది లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నామన్నారు. తాజాగా ఫిష్ ఆంధ్రా యూనిట్లు కూడా డీఆర్డీఏ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి మూడు చొప్పున పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60 శాతం, మిగిలిన వారికి 40 శాతం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఒక్కో యూనిట్ రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఉంటుందన్నారు. ఏపీ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి పెద్దపీట

- అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత
- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి


రెడ్డి శాంతి, ఎమ్మెల్యే, పాతపట్నం

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత అన్ని కులాల వారికి సామాన ప్రాధాన్యం ఇస్తూ, సమన్యాయం చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ ఆశయాలతో అన్ని కులాలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. పాదయాత్రలో వెనుకబడిన వర్గాలకు చట్ట సభల్లోకి తీసుకువస్తామని ఇచ్చిన హామీ మేరకు అన్ని సందర్భాల్లోనూ తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని వివరించారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 36 ఎమ్మెల్సీ స్థానాల్లో 25 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే ఇచ్చారన్నారు. ఉప ముఖ్యమంత్రులు, మంత్రి వర్గంలోనూ 70 శాతం సామాజిక న్యాయం చేకూరిందన్నారు. రాజ్యసభలోనూ బీసీలకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో 13 జెడ్పీ చైర్మన్ పదవులకు 69 శాతం అంటే 9 మంది జెడ్పీ చైర్మన్‌లు వెనుకబడిన కులాల వారికి ఇచ్చారన్నారు. నగర మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు ఇలా అన్ని పదవుల్లోనూ సమన్యాయం పాటించారన్నారు. ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల కోసం రూ.1.93 లక్షల కోట్లు డీబీటీ ద్వారా పంపిణీ చేస్తే.. అందులో 76 శాతం అన్ని కులాల వారు ఉన్నరన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిరంజీవినాగ్


మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస: సామాజిక న్యాయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. బుధవారం ఆయన ఆమదాలవలసలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీలకు చట్ట సభలు, కార్పొరేషన్, పలు రాజకీయ పదవుల్లోనూ పెట్టపీట వేశారని గుర్తుచేశారు. రాజ్యసభ సభ్యుల్లో నలుగురు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం గతంలో ఎప్పుడే జరగలేదన్నారు. శాసన మండలి సభ్యుల్లో 68.5 శాతం బీసీలకు ఇవ్వడమన్నది చరిత్రాత్మకమన్నారు. ఏపీ క్యాబినెట్‌లో బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వైఎస్సార్‌సీపీ తరఫున 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తే అందులో 11 మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒక ఎస్టీ కేటగిరి ఇచ్చారన్నారు. ఏపీ శాసనసభ స్పీకర్ పదవిని బీసీ అయిన తమ్మినేని సీతారాంకు ఇచ్చి బీసీలపై ఉన్న మమకారాన్ని సీఎం జగన్ చాటిచెప్పారన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు కూన రామకృష్ణ, బి.రాజు, ఎ.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్షయ రోగులకు

ఆహార పదార్థాల పంపిణీ


వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న అనురాధ

నరసన్నపేట: ప్రధాన మంత్రి టీబీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ రోగులకు ఉచిత ఆహార పదార్థాల పంపిణీని గురువారం నుంచి ప్రారంభించనున్నామని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్.అనురాధ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్షయ రోగులకు విడతల వారిగా ఆహార పదార్థాలు అందించనున్నామని అన్నారు. మాకివలస పీహెచ్‌సీలో బుధవారం సమీక్ష చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నరసన్నపేటలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే రోగులు క్షయ కార్డు తీసుకుని రావాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, వైద్యులు దుష్యంత్ కుమార్, సీతామహాలక్ష్మి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు


సూచనలిస్తున్న పీడీ అనంతలక్ష్మి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అనంత లక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని కోసం సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించి, లోటుపాట్లను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వైద్యశాఖతో కలిసి గర్భిణులు, బాలింతలు వైఎస్సార్ కిట్లు సరిగా వినియోగించేలా, పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న నాడు–నేడు పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. వడ్డినవలస అంగన్‌వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించి రికార్డులు పరిశీలించారు. సీడీపీఓ హెచ్.కె.కామాక్షి, తులసీలక్ష్మి పాల్గొన్నారు.

సీతంరాజు విజయానికి కృషి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెళియాపుట్టి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే ధ్యేయంగా పనిచేయాలని జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొసమాల పీఏసీఎస్ అధ్యక్షుడు యు.బాలరాజు అధ్యక్షతన మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ సీనియర్ నాయకుల సలహాలు, సూచనలను పాటించాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ పల్లి యోగి, మండల సచివాలయ కన్వీనర్ల ఇంచార్జి గణపతి ప్రధాన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు, బూత్ కమిటీ అధ్యక్షుడు పి.జయమునిరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.